క్షయ నియంత్రణకు కృషి చేయాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

మహ బూబ్‌నగర్, మార్చి 24 : జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణ రోగులకు చికిత్స అందించడంలో అన్ని సూచికల్లో జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డారు. జిల్లాలో టీబీ రోగులకు అందించిన సేవలకు గానూ రాష్ట్ర టీబీ నియంత్రణ విభాగం నుంచి జిల్లాకు మొదటి స్థానంలో నిలిచినందుకు కలెక్టర్ టీబీ నియంత్రణ అధికారి వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. జిల్లాలో టీబీ లక్షణాలు కనిపించిన రోగులు సమీప పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో సంప్రదించి చికిత్స తీసు కోహాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు ప్రపంచ టీబీ నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ దవాఖానలోని టీబీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. టీబీని జయించిన వారికి ఫుడ్ బాస్కెట్‌లు ప్రదానం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్ , మోహన్‌రావు, డీఎం హెచ్‌వో కృష్ణ, టీబీ నియంత్రణ అధికారి మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలుగా ఎస్‌హెచ్‌జీ మహిళలు

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 24: తాపీ మేస్త్రీలుగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులైన 41 మందికి శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. సోమవారం బండమీదిపల్లిలోని నిర్మితికేంద్రంలో 6 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. రాష్ట్రంలోనే మొదటిసారి వినూత్నంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసేందుకు డీఆర్డీవో ద్వారా గుర్తించిన మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్(నాక్) ద్వారా శిక్షణ అందించనున్నామని తెలిపారు. రూ.5లక్షల బడ్జెట్‌లో నాణ్యతగా ఎలా నిర్మించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హౌజింగ్ పీడీ వైద్యం భాస్కర్ మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాగా అందులో మండలంలో సుమారు 700 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా శిక్షణ తీసు కోహాలనుకుంటే నాక్ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. కలెక్టర్ నిధుల ద్వారా సీసీకుంట మండలం దమగ్నపూర్‌కు చెందిన మహిళా సంఘం సభ్యురాలు డి.రాణికి ప్రయోగాత్మకంగా ఇటుకల మిషన్‌కు రూ.లక్ష అందజేశారు.

పంటనష్టంపై ప్రభుత్వానికి నివేదిక

రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు, వడగండ్ల కారణంగా మహబూబ్‌నగర్ రూరల్, హన్వాడ, మూసాపేట, భూత్పూర్ మండలంలో పంటనష్టానికి సంబంధించి ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లా డారు. జిల్లాలో తాగునీరు, విద్యుత్ సరఫరా లేకుండా మండల ప్రత్యేకాధికారులు దృష్టిసారించాలని సూచించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు ఈనెలా ఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, డీఆర్డీవో వెంకటిరెడ్డి, కలెక్టరేట్ ఏవో శంకర్, నాక్ ఏడీ శివశంకర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 125 దరఖాస్తులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 24: రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడం, రెన్యూవల్స్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో స్లాట్ దొరకకపోవడం, అవగాహన లేకపోవడం వంటి అనేక రకాలైన కారణాలతో ఆసరా, వృద్ధాప్య, వైకల్య, వితంతు పింఛన్లకు అర్హులైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల నడుమ అష్టకష్టాలు పడుతూ కాలం వెల్లదీస్తున్నారు. చేసుకున్న దరఖాస్తులకు మోక్షం లేదు.. చెప్పులరిగేలా తిరిగినా కనికరం లేదు.. ఎదురైన ప్రతి అధికారికీ, కన్పించిన ప్రజాప్రతినిధికి మొర పెట్టుకున్నా.. ఉపయోగం లేకుండా పోతోందంటూ సోమవారం పలువురు దివ్యాంగులు, సమస్యలు తీర్చాలంటూ, చెరువు కుంటలు రక్షించాలంటూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, అర్జీదారులు తమ గోడు, గోస ప్రజావాణిలో కలెక్టర్ ఎదుట వెల్లబోసుకున్నారు.

కలెక్టర్ నిధుల నుంచి రూ.లక్ష చెక్కు అందజేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మాజీ మంత్రి శీనన్న కృషితో ఆర్థికసాయం

నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, మార్చి 24: మండలంలోని పెద్దదర్‌పల్లికి చెందిన నాగరాజు ఆదివారం హైదరాబాద్‌లోని కుషాయిగూడలో ఓ కంపెనీలో చోటుచేసుకున్న పేలుడుకు మృతిచెందాడు. దీంతో ఈ విషయం గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. నాగరాజు భార్య 8నెలల గర్భిణి ఉండడంతో స్పందించిన మాజీ మంత్రి చొరవ తీసుకొని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి రూ.6.60లక్షలు ఆర్థికసాయం అందజేయించారు. ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చిన వారి వెంట ఉంటానని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అనంతరం గ్రామస్తులు మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ముస్లింపాలిటీలోని జమియా మసీద్ వద్ద ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సలీం, రామకృష్ణ, మండలాధ్యక్షుడు గోపాల్ పాల్గొన్నారు. - మద్దూర్, మార్చి 24

హామీలు అమలు చేయడంలో సర్కారు విఫలం

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, మార్చి 24: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇస్తుంది తప్పా అమలు చేయడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఊట్కూరులో ఆయన మాట్లా డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆడబిడ్డ పెండ్లికి కల్యాణ లక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని, ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్న గడిచినప్పటికీ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఆడబిడ్డ పెండ్లినీ సంతోషంగా చేయాలనే లక్ష్యంతో పేదింటి ఆడబిడ్డ పెండ్లికి కేసీఆర్ మేనమామ కానుకగా కల్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టి రూ.లక్షా116ను అందించి పెద్దదిక్కయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అర్జీ పెట్టుకున్న వారికి పాత పద్ధతి ప్రకారంగానే రేవంత్ రెడ్డి సర్కారు కల్యాణలక్ష్మి చెక్కులను అందించిందితప్పా, తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కల్యాణ లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు ఆడబిడ్డ పెండ్లికి ఇచ్చిన మాట ప్రకారం వెంటనే చెక్కుతోపాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, గాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శివ ఉన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.373 of 2024
Between
SHIRIRAM CHITS (INDIA) (P) L.T.D., BR.Mahabubnagar. ... Disputant
And
Vitalapuram Vidyullatha ...Opponents
Notice
1. Vitalapurm Vidyullatha D/o Vitalapurm Gopal, aged 45 years, Occ: SGT UPS, Kotha Bazar, Badepally Mdl,Mahabubnagar Dist.R/o H.No: 1-248/E, Vidyanagar Colony, Road No.8,Beside Taluka Club,Badepally- 509301.
2. Yalakanti Bhaskar S/o Yadlkanti Bala Swamy, aged 42 years, Occ: SGT UPS,Jadcherla Mdl, Mahbubnagar Dist, R/o H.No:1-271/1, Vidyanagar Colony, Taluka Club, Badepally.
3. Mallela Suvarna D/o Keshavulu, aged 43 years, Occ:SGT UPS, Badepally Mdl, Mahabubnagar Dist. R/o H.No.28-77/3, Veera Shivaji nagar, Badepally Mdl,Mahabubnagar Dist.
4. Gaddam Babu Naidu S/o G.Narasimha, Aged 47 years,Occ:SGT UPS, Jadcherla Mdl,MahabubnagarDist.R/oH.No.5-250/ 1G, Vidyanagar Colony,Near Bus stand, jadcherla Mdl,Mahabubnagar Dist. ... Opponents
Claim for Recovery of Rs.2,16,000/- (Rupees Two lakhs sixteen thousend only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 29-03-2005 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.372 of 2024
Between
SHIRIRAM CHITS (INDIA) (P) L.T.D., BR.Mahabubnagar. ... Disputant
And
Mohd. Ameeruddin ...Opponents
Notice
1. Mohd. Ameeruddin S/o Mohd. Jabbar, aged 51 years, Occ: Business, R/o H.No: MIG-28, ABHP Colony, Near Water Tank,Jadcherla Vi & Mdl,Mahabubnagar Dist.
2. Vitalapuram Vidyullatha D/o V.Gopal, aged 45 years, Occ: SGT UPS,Kotha Bazer, Badepally Mdl,Mahaubnagar Dist. R/o H.No:1-248/E, Vidya nagar Colony, Road No.8,Beside Taluka Club, Jadcherla- 509301. ... Opponents
Claim for Recovery of Rs.5,23,450/- (Rupees five lakhs twenty three thousend four hundred fifty only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 29-03-2005 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బాలానగర్‌లో ఈదురు గాలులతో వర్షం

బాలానగర్, మార్చి 24: మండలంలోని పలు గ్రామాల పరిధిలో సోమవారం సాయంత్రం కొద్దిసేపు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. చాలా చోట్ల మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ఉడిత్యాల, వీరన్నపల్లి, బండపల్లి, సూరారం పరిధిలో వడగండ్ల వర్షం కురిసి వరిపంటలకు కొద్దిపాటి నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

నష్టపరిహారం చెల్లించాలి

మహ బూబ్‌నగర్ అర్బన్, మార్చి 24 : ఆకాలంగా కురిసిన వర్షానికి చేతికొచ్చిన పంట నేలమట్టమై నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో దాదాపు 2వేల ఎకరాలకుపైగా వరి, మొక్క జొన్న, మామిడి పంటల్లో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేశ్, బాలకిషన్ పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, మార్చి 24: వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసు కోహాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే ప్రజలు, మిగతా వారు వేసవిలో చల్లదనం కోసం అంబలి తాగాలన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు.

బాలికల పాఠశాలలో పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

క్షయ నిర్మూలనకు కృషి చేయాలి

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. జిల్లాలో 14,707 మందికి క్షయ పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదయ్యాయని, వాటిలో 183 కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు చికిత్స, మందుల పంపిణీలో ఆలస్యం చేయొద్దని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పుడ్‌బా స్కెట్ కిట్స్ అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి రివార్డులు అందజేశారు.

ప్రజావాణికి 25 ఫిర్యాదులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 25 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీలు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, కోస్గి మండలాల పరిధిలో ఉపాధి హామీ, వనమహోత్సవం, స్వచ్ఛభారత్ మిషన్ తదితర అంశాలపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఈసీలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనుల విషయంలో అధికారులు, సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇది మంచి పద్ధతికాదన్నారు. ఒక్కో గ్రామంలో కేవలం 8నుంచి 10మంది మాత్రమే రావడం ఏంటని ప్రశ్నించారు. మంగళవారం ఉదయం 7గంటల వరకు గ్రామాల్లో ఉండి కూలీలను అధిక సంఖ్యలో తీసుకెళ్లాలన్నారు. టీజీఆర్ఎస్ 2025 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్‌లు బేన్‌షాలం, సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, ఆర్డీవో రాంచందర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యుడు కన్నజగదీశ్, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ కిష్టమ్మ, సూపరింటెండెంట్ సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

నారాయణపేట రూరల్, మార్చి 24: పేటలోని బాలికల పాఠశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సిక్తాపట్నాయక్ తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం 8 పరీక్ష కేంద్రాలను, స్టేట్ అబ్జర్వర్‌లు 5 పరీక్ష కేంద్రాలను, డీఈవో 6 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగేటట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు.

పెండింగ్‌లో ఉంచరాదు: ఎస్పీ

నారాయణపేట, మార్చి 24: ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 6 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత సీఐలు, ఎస్సైలను ఫోన్‌లో ఆదేశించారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నీ నడుస్తున్నందున యువత క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేశ్ గౌతమ్ హెచ్చరించారు.

రికార్డు స్థాయిలో తైబజార్ వేలం

మరికల్, మార్చి 24: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన తైబజార్ వేలం రికార్డు స్థాయిలో పలికింది. మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పోటా పోటీగా వేలం పాడగా.. తిర్మలయ్య రూ.11.50లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. గతంలో రూ.4.30 లక్షలు వచ్చిన తైబజార్ ఈ ఏడాది ఉహించని రీతిలో పలకడంతో ఆందరు ఆశ్చర్య పోయారు. రికార్డు ధరకు తిర్మలయ్య సంత బజార్‌ను దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు.

విద్యాభివృద్ధికే కంప్యూటర్ బోధన

● జిల్లా విద్యాధికారి ప్రవీణ్‌కుమార్

మూసాపేట, మార్చి 24: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసమే కంప్యూటర్ ఆధారిత విద్యా బోధనను అమల్లోకి తీసుకొస్తున్నట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండలంలోని నిజాలా పుల్ ఎంపీపీఎస్‌లో సోమవారం డీఈవో బోధనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిషత్ అంతా సాంకేతికతపైనే ఆధారపడి ఉంటుందని, అందుకే ప్రాథమిక దశలోనే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధనను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కంప్యూటర్ విద్యతో ప్రైవేటు పాఠశాలకన్నా మెరుగైన విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, ఏఎపీసీ చైర్మన్ రామేశ్వరమ్మ, హెచ్ఎంలు బాలకృష్ణయ్య, సరిత, ఆర్పీ రాఘవేందర్‌తో పాటు ఆయా పాఠశాలల అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

మహ బూబ్‌నగర్, మార్చి 24: మద్యంతాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయ మూర్తి తీర్పు వెల్లడించినట్లు ట్రాఫిక్ సీఐ భగవంత్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు పట్టణ ట్రాఫిక్ సీఐ సిబ్బందితో కలిసి డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ చేశారు. తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 8మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. ప్రత్యేక జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కేసును పరిశీలించి నలుగురికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి, ఇద్దరికి రూ.1500, ఒకరికి రూ.2వేలు నగదు జరిమానా విధించగా, మరొకరికి 3రోజులు శిక్ష విధించి రిమాండ్‌కు తరలించారు.

పోలీసు విధులపై అవగాహన

కృష్ణ, మార్చి 24: మండలంలోని కున్సి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలలో భాగంగా సోమవారం కృష్ణ పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎండీ నవీద్ పోలీసు విధులపై అవగాహన కల్పించారు. పోలీసులు నిర్వహించే విధులు అత్యవసర సమయంలో డయల్ 100 కాల్స్, పోలీస్‌స్టేషన్‌లో వైర్‌లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలు అరెస్టు

బాలానగర్/రాజాపుల్, మార్చి 24: తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర రాజధానికి తరలివెళ్తున్న ఆశ కార్యకర్తలను జాతీయ రహదారిపై పోలీసులు అరెస్టు చేశారు. ప్రతి చిన్నపనికి కూడా తమను వినియోగించుకుంటున్న ప్రభుత్వం తమకు వేతనాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్తున్న 11మంది ఆశ కార్యకర్తలను సోమవారం రాజాపూర్‌లో అరెస్టు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు. అలాగే బాలానగర్‌లో ఆశ కార్యకర్తలను అడ్డుకునేందుకు పోలీసులు జాతీయ రహదారిపై ఏకంగా చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన 30మంది ఆశ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నగదు పురస్కారం అందజేత

నారాయణపేట టౌన్, మార్చి 24 : మండలంలోని జిలాల్ పుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపురం సిద్రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివారెడ్డి ఓ విద్యార్థికి నగదు పురస్కారం అందజేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలలో టాపర్‌గా నిలిచిన నితిన్‌కుమార్‌కు పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు శివకుమార్‌రెడ్డిచే నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, హెచ్ఎం రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 24: నచ్చిన, ఎంచుకున్న రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీకే.రెడ్డికాలనీలోని రెడ్డి హట్టల్‌లో నిర్వహిస్తున్న మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణ కేంద్రంలో బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉచిత శిక్షణ పొందు తున్న మహిళలకు నైపుణ్య శిక్షణ కోర్సుల మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీమోహన్, శ్రీరామ, జయరామ ఇంజినీరింగ్ కంపెనీ యజమాని బెక్కరి రామిరెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌ఛార్జి నిజలింగప్ప, నాయకులు బుద్దారం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కళాశాలలో..

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దేశ్‌పాండే ఫౌండేషన్ సంస్థ నైపుణ్య అభివృద్ధి కోర్సులను అందించేందుకు ఏడాదిపాటు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, దేశ్‌పాండే ఫౌండేషన్ ఇన్ ఛార్జి ప్రవీణ్ పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పంటనష్టంపై ప్రభుత్వానికి నివేదిస్తాం..

● జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్

● అకాల వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలన

మూసాపేట, మార్చి 24: ఆకాల వర్షం తోపాటు వడగళ్ల వానకు పంట నష్టం జరిగిన రైతుల పేర్లను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్ సూచించారు. సోమవారం మండలంలోని చక్రాపుల్‌లో వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వర్ష తీవ్రతపై ఆరా తీశారు. పంటలను పరిశీలించినట్లు, వరి పంట వడగళ్ల వానతో గింజలు నేలరాలినట్లు తెలిపారు. పంటనష్టంపై పూర్తిస్థాయిలో నివేదికలు తయారు చేసి నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులు పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను సంబంధిత ఏవో, ఏఈవోలకు అందజేయాలని సూచించారు. ఆయనతో పాటు ఏడీఏ యశ్వంత్‌రావు, ఏవో అనిల్‌కుమార్, ఏఈవో సురేశ్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

17వందల ఎకరాల వరిపంట నష్టం

భూత్పూర్, మార్చి 24: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. సోమవారం జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్ మండలంలోని కరివెన, మద్దిగట్ల, వెల్కిచర్లలో దాదాపు 17వందల ఎకరాల్లో వరిపంట 70శాతం పైగా దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ జయలక్ష్మి, ఏడీఏ యశ్వంత్‌రావు, ఏవో మురళీధర్, ఏఈవో ఆనంద్ స్వామి, రైతులు తదితరులు పాల్గొన్